**భారతీనగర్:** డ్రగ్స్ వినియోగంతో యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువజన సర్వీసులశాఖ సహాయ సంచాలకులు ఎన్.నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్రాలయోలాలో యువజన సర్వీసులశాఖ సహకారంతో డిగ్రీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం, సామాజిక ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు గురువారం జరిగింది. క్లినికల్ అసిస్టెంట్, కౌన్సిలర్ ఎం.తేజావతి, జువైనల్ జస్టిస్ బోర్డు మెంబర్ అన్నమణి, జీజీహెచ్ కౌన్సెలర్ పి.భవాని, పీజీ వైస్ ప్రిన్సిపల్ పాదర్ ప్రభుదాస్, వైస్ ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

2. **Awareness Programme, 19.08.2023**

X ఈనాడు: 19.11.2023

# పరస్పర సహకారంతో విద్యాభివృద్ధి

**పటమట, న్యూస్‌టుడే:** మానవత్వ సాధికారత, సామూహిక విముక్తి కోసం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ కాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ (టీసీబీసీ) ప్రెసిడెంట్ పూలా ఆంటోనీ అన్నారు. శనివారం పటమటలోని మారిస్ స్టెల్లా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ కాథలిక్ బిషప్స్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని 102 కాథలిక్ క్రైస్తవ సంస్థల అధిపతులు, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు. పూలా ఆంటోనీ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో విద్యాభివృద్ధికి సంబంధించిన ఆలోచనలు, వనరులను పరస్పరం మార్చుకొని సహకరించుకోవడానికి అన్ని పాఠశాలల, కళాశాలలను ఒక వేదికపైకి తీసుకురావడమే టీసీబీసీ లక్ష్యమన్నారు. టీసీబీసీ ఎడ్యుకేషన్ కమిషన్ వైస్ ప్రెసిడెంట్ టి.రాజారావు, సభ్యులు కొప్పాల స్టానిస్లస్, బోస్కో తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆంటోనీ, పక్కన రాజారావు తదితరులు

* ప్రజాశక్తి : 22.08.2023 *

22.08.2023 praja...

# దిశ యాప్ మరియు న్యాయ సహాయం

**ర్యాగింగ్‌ను అంతం చేయడానికి శక్తివంతమైన కలయిక**

స్పెషల్ కరస్పాండెంట్, ప్రజాపాలన : ఆంధ్రా లయోలా కళాశాలలో సోమవారం ర్యాగింగ్‌ను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాగింగ్ కేసుల కోసం ప్రత్యేకంగా కోర్టులు ఎలా పనిచేస్తాయో మరియు ర్యాగింగ్‌ను అరికట్టడానికి రాజ్యాంగంలో ఏర్పాటు చేయబడిన చట్టాలను మూడవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆర్.శాంతి శ్రీ వివరించారు. అవసరమైనప్పుడు కేసు ఎలా పెట్టాలి అనే విషయాలను విద్యార్థినీ విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.ర్యాగింగ్ రాగ్స్ స్టూడెంట్స్ లైఫ్ అని తెలియజేస్తూ, క్యాంపస్‌లో సాంఘిక జీవితాన్ని గడపడానికి మంచి ప్రవర్తనను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ర్యాగింగ్‌కు సంబంధించిన న్యాయపరమైన అంశాలకు సంబంధించిన సందేహాలను కూడా ఆమె నివృత్తి చేశారు.పానెల్ న్యాయవాది పి.రాము న్యాయ సహాయ సేవలను మరియు ప్రతి ఒక్కరి జీవితంలో దిశ యాప్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దాదాపు 200 మంది డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.న్యాయ సేవలపై తమకు అందిన సమాచారానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు మరియు ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో తప్పనిసరిగా మంచి మార్పును తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్. శాంతి శ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జిని రెవ.రాజు, వైస్ ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్, డాక్టర్.యల్.శుభ. ఆంధ్రా లయోలా స్టూడెంట్ కార్యకలాపాల డీన్, పి. రాము. ప్యానెల్ లాయర్ మరియు ఇతర న్యాయ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోజా చలసాని, పారా లీగల్ వాలంటీర్ మరియు ఇతర న్యాయశాఖ సభ్యులు ,రెవరెండ్ ఫాదర్ కిరణ్ కుమార్, యస్ జె వైస్ ప్రిన్సిపాల్ రెండవ సంవత్సరం యుజి, ఇంటర్మీడియట్ ఎస్‌జే వైస్ ప్రిన్సిపాల్ రాజు, విద్యార్థి కార్యకలాపాల డీన్ డాక్టర్ ఎల్.శుభ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



* ఈనాడు : 22-09-2023 *

## ప్రాజెక్టుల ప్రదర్శన



**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం 'సైన్స్ ఫెయిర్-2023' నిర్వహించారు. ఇందులో వినూత్న సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ నుంచి అత్యాధునిక హార్డ్‌వేర్ ప్రాజెక్టుల వరకు ఏర్పాటు చేశారు. డేటా సైన్స్, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ, వర్చువల్ రియాలిటీ తదితర అంశాల్లో విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు ప్రదర్శన తిలకించారు. ప్రదర్శనను కళాశాల కరస్పాండెంట్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ జి.ఎ.పి. కిషోర్, వైస్ ప్రిన్సిపల్స్ జి.కిరణ్ కుమార్, కె.ఎం.ప్రభుదాస్, కంప్యూటర్స్ సైన్స్ విభాగాధిపతి ఎస్.ఎ.బి.నెహ్రూ, స్టాఫ్ కో-ఆర్డినేటర్ అపర్ణలు పర్యవేక్షించారు.

## లయోలలో కంప్యూటర్ సైన్స్ ఫెయిర్

**గుణదల (విజయవాడ తూర్పు):** ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ పట్టు సాధించాలని లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ అన్నారు. కళాశాల ఆవరణలో కంప్యూటర్ సైన్స్ ఫెయిర్ ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య ప్రతి ఒక్కరికీ అనివార్యమైందన్నారు. విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ ఇలా ఏ కోర్సు పూర్తి చేసినా కంప్యూటర్ అప్లికేషన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పారు. ప్రస్తుత సమాజంలో ఉద్యోగం సాధించాలంటే కంప్యూటర్ పై అవగాహన తప్పనిసరిగా మారిందని పేర్కొన్నారు. విద్యార్థులు, చిన్నారులకు కంప్యూటర్ విద్య పై అవగాహన కల్పించే దిశగా తమ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు



ప్రదర్శన గురించి వివరిస్తున్న విద్యార్థులు

చేశామని తెలిపారు. దాదాపు 100 ఎగ్జిబిట్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. నగరంలోని పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ప్రదర్శనకు హాజరయ్యారు. కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ కిరణ్ కుమార్, కోఆర్డినేటర్ పి.అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి 22-09-2023 *



నమూనాలను తిలకిస్తున్న విద్యార్థినులు

## ఆంధ్రా లయోలాలో సైన్స్ ఫెయిర్

**భారతీనగర్, సెప్టెంబర్ 21:** ఆంధ్రా లయోలా కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం సమక్షంలో కంప్యూటర్ సైన్స్ ఫెయిర్ 2023 గురువారం జరిగింది. ఈ ప్రదర్శనలో డేటా సైన్స్, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, ఐవోటీ, వర్చువల్ రియాలిటీ వంటి రంగాలలోని విద్యార్థులు తయారు చేసిన వాటిలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ నుంచి అత్యాధునిక హార్డ్‌వేర్ ప్రాజెక్టుల వరకు నమోనాలను ప్రదర్శించారు. పాదర్ ప్రిన్సిపాల్ పి.కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఉప ప్రధానోపాధ్యాయుడు పాదర్ కేఎం ప్రభుదాస్, కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ నెహ్రూ, వివిధ పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

* ఆంధ్రజ్యోతి : 22.09.2023 *

* THE HANS INDIA
23-08-2023 *

Seminar

THE HANS INDIA

# Youth told to venture out to become entrepreneurs

- An inspirational seminar in connection with World Entrepreneurship Day held in Andhra Loyola College
- The event is aimed at fostering entrepreneurial spirit and guiding students towards a successful future



M Manjunath, CEO of a cyber security firm based in Texas, USA, felicitated by HoD of MCA Department, ALC Dr R Poonam and faculty members A Manjula, Dr A Lavanya and S Keerthi at Andhra Loyola College in Vijayawada on Tuesday

MV SYAM SUNDAR
VIJAYAWADA

M Manjunath, CEO of a prominent cyber security firm based in Texas, USA, shared invaluable insights gleaned from his own journey and success in the field of cyber security while addressing the inspirational seminar in connection with 'World Entrepreneurship Day' (Udyamita Diwas) on 'Empowering Future Entrepreneurs' hosted by Andhra Loyola College under the aegis of the Department of Master of Computer Applications (MCA) here on Tuesday.

Manjunath emphasised the significance of strategic planning, personal accountability, energy management, continuous learning, adaptability, and the pursuit of knowledge.

The seminar was aimed at fostering entrepreneurial spirit and guiding students towards a successful future. The seminar served as a transformative experience for the students, equipping them with a holistic framework for personal and professional development. The students gained profound insights into the art of preparation and the essential components of success.

The students and faculty members of the Department of MCA, including the Head of the Department, Dr R Poonam, and faculty members A Manjula, Dr A Lavanya, and S Keerthi actively participated in the seminar.

The Udyamita Diwas seminar provided an enriching platform for students to imbibe valuable life lessons and entrepreneurial principles from a distinguished industry leader. The event not only celebrated 'World Entrepreneurship Day' but also reinforced the institution's commitment to nurturing individuals ready to conquer the challenges of the professional world.

* ఈనాడు : 23.09.2023 *

# భావితరాలకు తెలుగు డిజిటల్ పుస్తకాలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: తెలుగు పుస్తకాలను డిజిటల్ రూపంలో భద్రపరిచి భావితరాలకు అందజేస్తున్నామని మనసు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మన్నం వెంకట రాయుడు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలోని ఫాదర్ గోర్డెన్ లైబ్రరీ ఆధ్వర్యంలో 'డిజిటల్ గ్రంథాలయాలు.. ప్రాముఖ్యత' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపిక చేసిన తెలుగు గ్రంథాల నుంచి కోటి 40 లక్షల పేజీలను ఇప్పటి వరకు భద్రపరిచామని, ఇంకా రెండు కోట్లకు పైగా పేజీలు స్కానింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కనుమరుగవుతున్న విలువైన తెలుగు పుస్తకాలను సంరక్షించాలనే భావనతో మనసు ఫౌండేషన్ డిజిటలీకరణ కేంద్రాన్ని నెల్లూరులో



వెంకట రాయుడు దంపతులను సన్మానిస్తున్న ఫాదర్ కిషోర్, ప్రసాద్ తదితరులు

2018లో ప్రఖ్యాత కవి కాళీపట్నం రామారావు చేత ప్రారంభింపజేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ తెలుగు భాషకు వెంకటరాయుడు ఎంతో సేవ చేస్తున్నారని, భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని డిజిటల్ పుస్తకాలను తయారు చేయడం అభినందనీయమని అన్నారు. భాషా వికాసానికి, పరిరక్షణకు వెంకట రాయుడు చేస్తున్న సేవలను కళాశాల గ్రంథాలయాధికారి జి.ఎ.ప్రసాదరావు కొనియాడారు. రాయుడు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో పీజీ గ్రంథాలయాధికారిణి టి.రోజామణి, శేఖర్, మువ్వా శ్రీనివాస రెడ్డి, బి.రాజు, శుభ తదితరులు పర్యవేక్షించారు.

# Call to preserve Telugu literary works for future generations

**The Hindu Bureau**
VIJAYAWADA

**We would be passing down knowledge and values which can help the next generations maintain a sense of cultural identity, says literary expert**

There is a dire need to pass on the wealth of our literary works to the next generations, said Mannam Venkata Rayudu of Bengaluru-based Manasu Foundation.

Speaking at a seminar on "Digital Libraries and their Importance" organised by Fr. Gordon Library of Andhra Loyola College (ALC) on September 22 (Friday), Mr. Rayudu said through these works, "We would be passing down knowledge and values which can help the next generations to maintain a sense of cultural identity".

He said the Manasu Foundation had been engaged in digitisation and re-editing of many important Telugu literary works. It collected books from Telugu language-lovers, scanned them and preserved them for posterity in digital book form, which would be useful to the future generations. The foundation had so far scanned and saved 1.4 crore pages and another 2 crore pages were ready for the scanning process, he informed.

He said the digitisation centre of the foundation was started by prominent poet Kalipatnam Rama Rao in 2018 at Kaniyampadu in Varikuntapadu mandal of Nellore district, to preserve valuable Telugu works.

Principal, ALC, Fr. G.A.P. Kishore said it was a matter of pride that Mr. Rayudu was an alumni of Andhra Loyola College.

Librarian G. A. Prasada Rao, lecturer Tummala Sreekumar, PG wing librarian T. Rojamani, faculty and students were present.

* THE HINDU : 23-09-2023 *

# తెలుగు భాష పరిరక్షణే ధ్యేయం

భారతీనగర్, సెప్టెంబరు 22: "తెలుగు భాషాభిమానుల నుంచి పుస్తకాలను సేకరించి వాటిని స్కానింగ్ చేసి డిజిటల్ రూపంలో భద్రపరిచి భావితరాలకు అందించడమే డిజిటల్ గ్రంథాలయాల ముఖ్య ఉద్దేశ్యం. ఇప్పటి వరకు కోటి 40 లక్షల పేజీలు భద్రపరిచాం. స్కానింగ్ ప్రక్రియ చేయడానికి రెండు కోట్ల పేజీలు సిద్ధంగా ఉన్నాయి." అని

24-07-2023, ఈనాడు

ణ ప్రసాద్ అన్నారు. ఆదివారం కళాశాలలో ఎన్‌సీసీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్‌సీసీతో దేశభక్తి పెంపొందడంతో పాటు ఉత్తమ జీవనం, క్రమశిక్షణ అలవడతాయన్నారు. ఎన్‌సీసీ ద్వారా నాయకత్వ పటిమను పొందుతారన్నారు. విద్యార్థి దశలో ఎన్‌సీసీలో చేరితే ఇక జీవితాంతం అదే క్రమ జీవితం కొనసాగుతుందన్నారు. తమ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులను తీర్చి దిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు ఆర్‌డీ క్యాంప్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులు ప్రత్యేక కవాతును నిర్వహించారు.



బహుమతి ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

**భారతీనగర్ :** అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పదని లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్, ఏడీ లెఫ్టినెంట్ కల్నల్ సురేంద్రన్ అన్నారు. ఎన్‌సీసీ 75వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఆంధ్రా లయోలా కళాశాలలో 17వ ఆంధ్రా బెటాలియన్(కాకినాడ గ్రూప్), విజయవాడ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ, ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగం ఆంధ్రా బెటాలియన్ పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. శిబిరంలో 105 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు రక్త దానం చేశారు. రెడ్ క్రాస్ స్టేట్ కో ఆర్డినేటర్ కుమార్, వి.శేషగిరిరావు, కృష్ణాజిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ రంజిత, లెఫ్టినెంట్ లక్ష్మీనిరంజన్, కె.సుధాకర్, కెప్టెన్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

2. NCC DDG VISIT:

Air commodore V. M. Reddy, DDG of NCC,AP &T visited
The cadets from all wings of NCC have participated in the meet in Andhra Loyola College on **24th July,2023.**
Kakinada G.C Col. A .K. Rishi, Lt. col. Surendran of 17 (A) Bn and 8(A) Naval Officer R .Srinivas Rao have participated.



6

* సాక్షి: 24.09.2022 *

## విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగాలి

గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులు ఉన్నత చదువులతో ప్రతిభావంతులుగా ఎదగాలని హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అసోసియేట్ జనరల్ మేనేజర్ పుట్ట అరుణ్ బాబు అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో శుక్రవారం సమీక్ష- 2 కె 22 కార్యక్రమం జరిగింది. అరుణ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు పాఠ్యాంశాలపై పట్టు సాధించాలన్నారు. కార్యక్రమంలో శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర, కళాశాల రెక్టర్ ఫాదర్ బాలశౌరి, కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, అధ్యాపకులు, దాదాపు నలభై కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్ర లయోలాలో ఘనంగా సమీక్ష 2కే22

**భారతీనగర్ :** ఆంధ్రా లయోలా కళాశాలలో ఎంసీఏ ఆధ్వర్యంలో సమీక్ష 2కే22 వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐఏఎస్ అకాడమీ ఎండీ తోట శరత్‌చంద్ర, హెచ్‌సీఎల్ టెక్నాలజీ అసోసియేషన్ జనరల్ మేనేజర్ అరుణబాబు పుట్ట ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు వ్యాపారం, సమాచార సాంకేతికతకు, వ్యవస్థాపకతకు మధ్య సంబంధాన్ని వివరించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 40 ప్రధాన కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి. కిషోర్, ఫాదర్ బాలశౌరి, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ లూర్థురాజు, ఎంసీఏ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

* ఆంధ్రజ్యోతి: 24.09.2022 *

* ఈనాడు : 24.09.2022 *

# ఉత్సాహంగా 'సమీక్ష-2022'



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన అరుణ్ బాబు, శరత్ చంద్ర, లూర్థురాజు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: వ్యాపారంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమని హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అసోసియేట్ జనరల్ మేనేజర్ అరుణ్ బాబు పుట్ట అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే 'సమీక్ష-2022' సాంకేతిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ ట్రెండ్‌ను పట్టుకుంటేనే ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిచే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 40 కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. టెక్నికల్ క్విజ్, వెబ్‌పేజ్ డిజైనింగ్, జామ్, కోడింగ్ అండ్ డీబగ్గింగ్... ఐటీ రంగంలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్ర తోట, వైస్ ప్రిన్సిపల్ లూర్థు రాజు, ఎంసీఏ విభాగా..సతి పూనమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సమీక్ష 2కే22



నృత్యాలతో అలరిస్తున్న ఎంసీఏ విద్యార్థినులు

గుణదల, సెప్టెంబర్ 23(ప్రభన్యూస్): ఆంధ్ర లయోలా కళాశాలలో 27వ సమీక్ష 2 కె 22 కార్యక్రమాన్ని ఎంసిఏ విభాగం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సంకేతిక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లోని దాదాపు 40 ప్రధాన కళాశాలల నుండి విద్యార్థులు విచ్చేసి పాల్గొన్నారు. సమీక్ష వేడుక ముఖ్యంగా విద్యార్థులలోని ప్రతిభను నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకను విద్యార్థుల ప్రార్థన నృత్యంతో ప్రారంభించారు. హెచ్ సి యల్ అసోసియేటివ్ జనరల్ మేనేజర్ అరుణ్ బాబు పుట్ట ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాపారం, సమాచార సాంకేతికతక ు వ్యవస్థాపకత మధ్య సంబంధాన్ని వివరించారు. రాబోయే మార్కెటింగ్ ట్రెండ్ లను ఎంచుకోవడం వల్ల ఐటి రంగంలో అగ్రగామిగా నిలిచే అవకాశం ఎలా ఉంటుందో అరుణ్ బాబు పుట్టా వివరించారు. ఈ వేడుకలో నిర్వహించిన టెక్నికల్ క్విజ్, వెబ్ పేజీ డిజైనింగ్, జామ్ , కోడింగ్ , డబ్బింగ్, వంటి పలు ఐటిఈవెంట్స్ లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫాదర్ పి. బాలశౌరి (రెక్టార్), ఫాదర్ డాక్టర్ ఎం. సగాయ్ రాజ్, (కరస్పాండెంట్, ఫాదర్ డాక్టర్‌జి. ఏపి కిషోర్ (ప్రిన్సిపాల్) ఫాదర్ ఐ లూర్దు రాజ్ (వైస్ ప్రిన్సిపాల్) శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ ఎండి శరత్ చంద్ర తోట, పాల్గొన్నారు.

* ఆంధ్రప్రభ : 24.09.2022 *

THE HANS INDIA: 25-06-2023

# Now, students can study 'Physics in B Com' with 4-yr hons degree

- APSCHE redesigns the existing curriculum framework in accordance with the new framework of UGC on the basis of NEP-2020
- Is introducing the 4-year honours degree in a single major in all affiliated degree colleges from 2023-24
- Council's academic officer Mathews says a holistic and multidisciplinary UG education is being introduced through the 4-yr honours in a single major 'to provide the opportunity to focus on the chosen major and minors as per the choice of the student'


APSCHE Academic Officer G Mathew Srirangam

NARESH NANDAM
ONGOLE

IT is time to end teasing, 'He studied physics in B Com' as the Andhra Pradesh State Council of Higher Education (APSCHE) is introducing the 4-year honours degree programme in a single major from 2023-24 academic year. The universities in the state are conducting awareness programme for the students, their parents, principals and management members of the affiliated colleges under the aegis of the APSCHE for the last few days. In an interview with The Hans India, the academic officer of APSCHE, G Srirangam Mathew, explained the features of the new 4-year degree programme.

The National Education Policy 2020 recognises that higher education plays an extremely important role in promoting human as well as societal well-being in developing India. Given the 21st century requirements, quality higher education must aim to develop good, thoughtful, well-rounded, and creative individuals, it observed.

In accordance with NEP-2020, the University Grants Commission (UGC) formulated the student-centric 'Curriculum and Credit Framework for Undergraduate Programmes' and released it in December 2022. The APSCHE redesigned the existing curriculum framework in accordance with the CCFUP by UGC and is introducing the 4-year honours degree programme in a single major in all affiliated degree colleges from 2023-24, by converting the existing three-major degree programmes into single major programmes.

The academic officer of APSCHE, Srirangam Mathew, explained that to provide the opportunity to focus on the chosen major and minors as per the choice of the student, the APSCHE is introducing a holistic and multidisciplinary undergraduate education through the 4-year honours degree programme in a single major. He said that this programme facilitates multiple entry and exit options for the student with UG Certificate, Diploma or Degree depending on the credits secured in the classroom, online and hybrid modes of learning. He said that the 4-year curriculum also included an integrated community service project and two internships or on-job training.

Mathew said that the student receives a certificate if exits the course at the completion of the first year, receives a diploma if he exits after completion of the second year, a degree if he exits after completion of the third year, and receives the 4-yr Honours Degree with Single Major after successful completion of the fourth year.

He informed that the student has to study 21 major core courses with 84 credits and has six minor courses with 24 credits as part of the honours degree programme. He said that any student who completed Intermediate can seek admission into Arts majors, while he needs to complete Intermediate with MPC to take Maths, Physics or Chemistry or from BiPC stream to take Biotechnology or Biochemistry or Zoology or Physics or Chemistry as a major. He said that a student of Arts can choose minor courses in Science and Commerce and a student of science can choose a minor in arts and commerce as per their eligibility, to broaden their intellectual experience.

The students must do multidisciplinary courses as part of the curriculum. The BA, BCom, BBA or BCA majors students can study principal of physical sciences, biological sciences or chemical sciences in Semester I, basic maths, statistics or nanotechnology in Semester II, basic electronics, health and hygiene, or geography in Semester IV while the BSc majors students study social work, psychology or Indian history in Semester I, public administration or principles of management or accounting in Semester III, fundamentals of economics or Indian philosophy or performing arts in Semester IV. All students will choose a total of six skill development courses from Semester I to IV from a variety of skills like entrepreneurship development to cyber security or digital marketing depending on their interest.

Mathew informed that the students can take the course in minors either in the classroom or online platforms like SWAYAM, NPTEL, OGC or other recognised edutech companies. He said that the students can join the PG Course in the major subject or one of the minor subjects.

* THE HINDU : 25-06-2023 *

# Free notebooks distributed to Loyola college students

Members of Maitrika, a voluntary organisation, distributed free notebooks to students at a programme held in Fr. Gordon library in Andhra Loyola College on Saturday. College Principal Fr. G.A.P. Kishore appreciated the gesture of the organisation. The volunteers of the organisation distributed 5,000 long notebooks to the students. Librarian G.A. Prasad Rao expressed gratitude to Maitrika members and thanked them for providing notebooks for the last 10 years. President of Maitrika Anudeep, Govind, Chandan, Siva, Tej, Naveen, Pawan and Karthik were among other members who participated in the programme, while the Head of the Political Science Department Samuel Dayakar delivered the vote of thanks.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఫాదర్ డాక్టర్ కిషోర్

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గుంటూరు,జూన్ 24(ప్రభ న్యూస్) : మైత్రిక ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర లయోలా కళాశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డా.జి.ఎ.పి. కిశోర్, ఎస్.జె. తన ముఖ్య ప్రసంగంలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పుస్తకాలు పంపిణీ చేసిన మైత్రికా సభ్యులను అభినందించారు. విద్యార్థులు దీనిని స్ఫూర్తిగా తీసుకొని వారు కూడా ఎన్నో గొప్ప కార్యక్రమములు చేయాలని కోరారు. లైబ్రేరియన్ డాక్టర్ జి.ఎ. ప్రసాద్ రావు మైత్రికా సభ్యులను అభినందిస్తూ, గత 10 సంవత్సరాలుగా నోటు పుస్తకాలు అందిస్తున్నందుకు, 5000 వేల నోటు పుస్తకాలను1900 మంది విద్యార్థులకు పంపిణీ చేయుటకు వీరు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మైత్రిక ఆర్గనైజేషన్ అధ్యక్షులైన అనుదీప్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించుట జరిగినది. గోవింద్ విద్యార్థులతో తనకున్న వివిధ అనుభవాలను, వారిని ప్రోత్సహించటంలో ఉన్న ఆనందాన్ని తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి ఉన్నత భావాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చందన్, శివ, తేజ్, నవీన్, పవన్, కార్తిక్ తదితర సభ్యులందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మైత్రికా సభ్యులందరికి డా శామ్యూల్ దయాకర్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ప్రత్యేక క

* ఆంధ్రజ్యోతి: 25-06. 2023 *



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న లయోలా కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్, మైత్రిక ఆర్గనైజేషన్ సభ్యులు

## 5వేల నోట్‌బుక్స్ పంపిణీ

**విజయవాడ కల్చరల్/భారతీనగర్, జూన్ 24:** ఫాదర్ గార్డెన్ లైబ్రరీ, మైత్రిక ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం లయోలా కళాశాల ఫాదర్ గార్డన్ లైబ్రరీలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ జీపీపీ కిశోర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లైబ్రేరియన్ డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు మైత్రిక ఆర్గనైజేషన్ సభ్యులను అభినందించారు. 5 వేల నోటు పుస్తకాలను 1900 మంది విద్యార్థులకు పంపిణీ చేశారని తెలిపారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి శామ్యూల్ దయాకర్, మైత్రిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు అనుదీప్, గోవింద్, చందన్, శివ, తేజ్, నవీన్, పవన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

* ఈనాడు: 25-06-23

## రాత పుస్తకాల పంపిణీ

**కరెన్సీనగర్:** ఆంధ్రా లయోలా కళాశాలలోని విద్యార్థులకు మైత్రిక సంస్థ ఆధ్వర్యంలో అయిదు వేల రాత పుస్తకాలను ప్రిన్సిపల్ జీపీ కిశోర్, గ్రంథాలయాధికారి జీవీ ప్రసాద్‌రావులు శనివారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పదేళ్లుగా విద్యార్థులకు రాత పుస్తకాలందిస్తున్న సంస్థ సేవలు అభినందనీయమన్నారు.



విద్యార్థినికి పుస్తకం అందిస్తున్న ప్రిన్సిపల్ కిశోర్ తదితరులు

## నోటు పుస్తకాల పంపిణీ


గుణదల(విజయవాడ తూర్పు): లయోల కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. మైత్రిక ఆర్గనైజేషన్ సమకూర్చిన పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ జి.ఎ.పి.కిషోర్ కాలేజీ గార్డెన్ లైబ్రరీలో పంపిణీ చేశారు. 1,900 మందికి ఐదు వేల పుస్తకాలను సమకూర్చిన మైత్రిక ఆర్గనైజేషన్ బృందాన్ని ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు అనుదీప్ పాల్గొన్నారు.

* సాక్షి 25.06.2023 *

ఈనాడు (25.07.2023)

# ఒడిదొడుకులను అధిగమిస్తేనే విజయం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** జీవితంలో ఒడిదొడుకులను అధిగమిస్తేనే విజయం సొంతం అవుతుందని, ఆ ప్రక్రియలో ఎన్‌సీసీ ఎంతో ఉపయోగపడుతుందని ఎయిర్ కమడోర్ వి.ఎం.రెడ్డి అన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేటు డీడీజీగా బాధ్యతలు చేపట్టిన ఆయన సోమవారం ఆంధ్రా లయోల కళాశాలలో యూనిట్లను పరిశీలించారు. తొలుత ఎన్‌సీసీ క్యాడెట్లు స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, కాకినాడ గ్రూపు కమాండర్ కల్నల్ ఎ.కె.రిషి, 17(ఎ) బెటాలియన్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ సురేంద్రన్, 8(ఎ) నావల్ యూనిట్ అధికారి ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ యూనిట్‌ను తిలకిస్తున్న ఎయిర్ కమడోర్ రెడ్డి, ప్రిన్సిపల్ కిషోర్ తదితరులు

## అక్బర్ సాయికి అభినందన

**కరెన్సీనగర్:** పట్టుదల, దృఢ సంకల్పముంటే దేనినైనా సాధించవచ్చని నిరూపించిన అక్బర్ సాయి అందుల్లో స్ఫూర్తి కలిగించారని ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి కిషోర్ అన్నారు. దృష్టి లోపం ఉన్న బీఏ విద్యార్థి అక్బర్ సాయి బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో రూ.2.6 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం, ఎనేబుల్ ఇండియా హర్షం వ్యక్తం చేసింది. సోమవారం కళాశాలకు వచ్చిన సాయి ప్రిన్సిపల్‌ను కలిశారు. కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ పాల్గొన్నారు.

Air Army

9:41


epaper.sakshi.com

(25.07.2023)

సాక్షి

ట్రాఫిక్‌ను మళ్లించారు.

# లయోల కాలేజీని సందర్శించిన ఎన్‌సీసీ డీడీజీ



గుణదల(విజయవాడ తూర్పు): ఎన్‌సీసీ డీడీజీ వి.ఎం.రెడ్డి ఆంధ్రా లయోల కళాశాలను సోమవారం సందర్శించారు. కళాశాల పూర్వ విద్యార్థి అయిన వి.ఎం.రెడ్డి డీడీజీగా బాధ్యతలు తీసుకోవడం పట్ల కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. కళాశాలకు విచ్చేసిన డీడీజీ వి.ఎం.రెడ్డికి ఎన్‌సీసీ క్యాడెట్లు ఘనంగా స్వాగతం పలికారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో తన అనుభవాలను ఆయన విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఎన్‌సీసీ దోహదపడుతుందన్నారు. నావల్ యూనిట్ రోయింగ్ సిమ్యులేటర్స్‌ను పరిశీలించారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ ఎ.కె.రుషి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

2022-2023

శ్వేతపత్రిక 26/10/23

Sports

# తైక్వాండో ఛాంప్ ఆంధ్రా లయోలా కళాశాల



ప్రిన్సిపల్ కిషోర్ నుంచి ట్రోఫీ అందుకుంటున్న కళాశాల జట్టు సారథి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఎనిమిది కళాశాలలకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారులు తలపడ్డారు. ఛాంపియన్‌షిప్‌లో ఆతిథ్య కళాశాల 71 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకోగా, 22 పాయింట్లతో ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రన్నరప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. కళాశాల ప్రిన్సిపల్ జేపీ కిషోర్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీ, పతకాలు అందించారు. వైస్ ప్రిన్సిపల్ [illegible], డైరెక్టర్ కిరణ్‌కుమార్, ఎంపిక కమిటీ సభ్యులు డి. హేమచంద్రరావు, ఎ. చినబాబు పాల్గొనగా, టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి జేపీ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షించారు. పసిడి పతకాలు సాధించిన క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి. వారంతా వర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని ప్రకటించారు.

❖ పురుషుల విభాగం: 54 కేజీల కేటగిరీలో కె.మధు (కేబీఎన్ కళాశాల), 58 కేటగిరీలో టి.దినేష్ (కృష్ణవేణి డిగ్రీ కళాశాల), 63 కేటగిరీలో ఎం.అభిరామ్ (నలంద డిగ్రీ కళాశాల), 68 కేటగిరీలో ఎం.తిరుపతిరెడ్డి (ఆంధ్రా లయోలా కళాశాల), 74 కేటగిరీలో డి.వెంకట్ (ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), 80 కేటగిరీలో ఎం.సుష్మిత్ (ఆంధ్రా లయోలా కళాశాల), 87 కేటగిరీలో బి.దుర్గాప్రసాద్ (ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), వి.జాన్ రిచర్డ్సన్ (ఆంధ్రా లయోలా కళాశాల)

❖ మహిళల విభాగం: 46 కేజీల కేటగిరీలో ఆంధ్రా లయోలా కళాశాలకు చెందిన కె.పూజిత, 49 కేటగిరీలో ఎస్.ప్రశాంతి, 53 కేటగిరీలో ఎస్.ధనలక్ష్మి, 62 కేజీల కేటగిరీలో డి.ధనలక్ష్మి, 67 కేటగిరీలో ఆర్.రోహిణి, 73 కేటగిరీలో ఎస్.అక్షయ, 57 కేటగిరీలో కేఐఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కె.భార్గవి, 73+ కేటగిరీలో ఎస్‌డీఎం సిద్దార్థ మహిళా కళాశాలకు చెందిన ఎ.కరుణ.

OK

# 'మార్పిడి'.. యూనివర్సిటీ విద్యార్థులకు వరం

గుణదల(విజయవాడ తూర్పు): విదేశాల్లోని సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునేందుకు రూపొందించిన ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం యూనివర్సిటీల విద్యార్థులకు ఉపయోగపడుతుందని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ మహ్మద్ ఇంతియాజ్ అన్నారు. ఆంధ్ర లయోల కాలేజీలో గురువారం స్టూడెండ్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంపై అవగాహన సదస్సులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రపంచం ప్రజల సంస్కృతికి కేంద్రంగా ఉందన్నారు. భిన్నమైన వాతావరణ పరిస్థితుల నడుమ విభిన్న సంస్కృతులను అధ్యయనం చేయడానికి స్టూడెంట్ మార్పిడి ప్రోగ్రాంను రూపొందించారన్నారు. కొత్త వ్యక్తులను కలవడం, వారి సంస్కృతి, సంప్రదాయాలను అవగతం చేసుకునేందుకు విద్యార్థులకు దోహదం పడుతుందని తెలిపారు. ఫాదర్ జోజిరెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విద్యార్థి మార్పిడి కార్యక్రమం నైపుణ్యాల పెంపునకు దోహదపడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మహేష్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు అవగాహన సదస్సులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఫాదర్ బాలస్వామి, సీఎస్ఈ హెచ్ఓడీ డాక్టర్ సీహెచ్ రాజేంద్రబాబు, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహ్మద్ ఇంతియాజ్

...పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూపరిపాలన
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండీ ఇంతియాజ్

* ఆంధ్రజ్యోతి: 26.10.2023 *

27.06.2022

**27-06-2022**

# National Statistical Office to hold quiz for students

**Contest to be held at Loyola college tomorrow**

June 26, 2022 12:18 am | Updated 12:18 am IST

STAFF REPORTER

COMMENTS SHARE READ LATER

The National Statistical Office, Field Operations Division (NSO, FOD), Andhra Pradesh, Vijayawada regional office, will conduct a State-level quiz for students on June 27, said the NSO Deputy Director General (DDG) S. Kiran Kumar.



27-06-2023

# NCC Activities and Events from 2022- 2023

1. BLOOD DONATION CAMP:

Ncc cadet's blood donation camp was conducted in Andhra Loyola College by NCC ARMY wing 17(A) Bn., along with Red Cross Society on **27th June,2023**.

105 cadets of army wing from Loyola,Nalanda,P.b. Siddhartha and K.B.N colleges have donated their blood under the guidance of respected officials.

ఏర్పాటు చేసి ఎత్తివే యన్నాం. - రాంబాబు, శానిటరీ అధికారి

కంటాం. - నారాయణ, పలు - న్యూస్‌టుడే, కరెన్సీనగర్



## ఎన్‌సీసీ క్యాడెట్ల రక్తదానం



ధ్రువపత్రాలు అందుకున్న క్యాడెట్లతో అధికారులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆంధ్రా లయోల కళాశాల 17వ(ఎ) బెటాలియన్ కాకినాడ గ్రూప్, రెడ్‌క్రాస్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ యాదవ్, ఏవో లెఫ్టినెంట్ కల్నల్ సురేంద్రన్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. లయోలా, కేబీఎన్, నలంద, పీబీ సిద్ధార్థ కళాశాలలకు చెందిన 105 మంది క్యాడెట్లు పాల్గొని రక్తదానం చేశారు. వారందరికీ ధ్రువపత్రాలు అందజేశారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర సమన్వయకర్త బి.వి.ఎస్.కుమార్, వి.శేషగిరిరావు, ప్రభుత్వ ఆస్పత్రి సహాయ ఆచార్యులు రంజిత, ఎన్‌సీసీ ఎఎన్‌వోలు లక్ష్మీ నిరంజన్, కెప్టెన్ విజయభాస్కర్ పర్యవేక్షించారు.

THE HANS INDIA 27-07-2023

# Book Reviewers Assn celebrates 10th anniv

HANS NEWS SERVICE
VIJAYAWADA

ANDHRA Loyola Reviewers Association celebrated 10th anniversary here on Wednesday with one of the students of Andhra Loyola College, third year B Sc (Computers) student V Geethika, presenting 70th review in Gordon Library hall of the college.

During the past decade, 69 students presented reviews of various books, said mentor and physical education director JV Nagendra Prasad.

Earlier, inaugurating the anniversary celebrations of the Association, Principal Fr GAP Kishore recalled the services of social reformer of yesteryear Kandukuri Veeresalingam, who strived hard for the education of girl children in the late 19th century and early 20th century.



Third-year B Sc (Computers) student V Geethika speaking on Jeff Keller's book 'Attitude is Everything' at Andhra Loyola Reviewers Association in Vijayawada on Wednesday

V Geethika, presenting the review on Jeff Keller's book 'Attitude is Everything,' elaborated on the importance of 'Attitude' citing several examples.

Association coordinator Tummala Srikumar, Dr Sahaya Baskaran, vice-principal Dr Movva Srinivasa Reddy, vice-principal (PG) Fr JM Prabhudas and others also participated.

# నాయకుల జీవితాల్లో వైఖరే కీలకం



వైఖరి పుస్తకాన్ని విద్యార్థి గీతికకు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్ర లయోలా కళాశాల పుస్తక సమీక్ష సంఘం ఆధ్వర్యంలో జెఫ్ కెల్లర్ రచించిన 'వైఖరే సర్వస్వం' పుస్తకాన్ని బుధవారం సమీక్షించారు. చదివే అలవాటు ఉన్న వారే నాయకులు అవుతారని, నాయకులందరికీ చదివే అలవాటు ఉంటుందని ముఖ్య అతిథి, ఉప సంపాదకులు ఎం.వి. శ్యామ్‌సుందర్ అన్నారు. పుస్తకానికి మెంటర్‌గా ఉన్న కళాశాల క్రీడా విభాగాధిపతి జాస్తి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ పుస్తకంలో రచయిత ఆస్ట్రేలియాకు చెందిన గ్రహం స్టైన్స్ వ్యక్తిత్వం, సేవారంగంలో కనబర్చిన దృఢ వైఖరిని వివరించారన్నారు. ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి. కిషోర్ మాట్లాడారు. పుస్తకాన్ని డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థి వి.గీతికకు అందించారు. సంఘం సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపల్స్ ప్రభుదాస్, ఎం.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*27/07/2023*

ఈనాడు

* THE HANS INDIA : 28.07.2023 *

# Blood donation camp organised

HANS NEWS SERVICE
VIJAYAWADA

ON the eve of the feast of St Ignatius of Loyola, Patron Saint of Andhra Loyola College and the founder of the Society of Jesus, NSS units in collaboration with Indian Red Cross Society organised a Blood Donation camp on the college premises on Thursday.

Nearly 132 units of blood were collected from both staff and the student community.

Principal P Kishore in his inaugural speech enlightened the students on the importance of blood donation. Prabhu Das, Kiran, YT Prabhu, Dr DV Ramana Rao, Dr Kola Shekhar, R John, MRK Prakash, Dr Samuel Dayakar participated in the blood donation camp.

# Remembering Swaminathan, man behind Green Revolution

MV Syam Sundar
Vijayawada

**Renowned Scientist Dr LV Subba Rao commemorates the legacy of MS Swaminathan at Andhra Loyola College**

DR LV Subba Rao, retired principal scientist (Retired) of Directorate of Rice Research Institute DRRI (ICAR) Hyderabad, paid rich tributes to visionary MS Swaminathan, a key architect of India's Green Revolution.

Addressing the commemoration meeting organised by the Department of Agriculture and Rural Development of Andhra Loyola College on the college premises here on Tuesday, Subba Rao, a distinguished authority in agricultural research, delivered the talk on MS Swaminathan's invaluable contributions to Indian agriculture. He delved into the life and work of Dr Swaminathan, emphasising the revolutionary impact of his strategies and innovations on Indian farming practices.

The event was organised by under the guidance of Fr GAP Kishore, Principal of Andhra Loyola College and Dr M Srinivas Reddy Vice-principal of II year UG.

Fr G Kiran, Vice-principal of 2nd Year UG shared his valuable insights on MS Swaminathan's legacy and the importance of sustainable agriculture in today's world.

Dr M Srinivas Reddy, Vice-principal of 2nd Year UG and Head of the Department of History, also addressed the gathering, acknowledging the role of history in recognising the contributions of Swaminathan.



Dr L V Subba Rao, retired principal scientist of Directorate of Rice Research Institute DRRI (ICAR) being felicitated at Andhra Loyola College on Tuesday

ఈనాడు

# స్వామినాథన్‌కు నివాళి



సుబ్బారావును సత్కరిస్తున్న అతిథులు

కరెన్సీనగర్: వ్యవసాయ రంగంలో హరిత విప్లవాన్ని తీసుకొచ్చిన ఎం.ఎస్.స్వామినాథన్ ఆదర్శనీయులని కేంద్ర వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.వి.సుబ్బారావు అన్నారు. స్వామినాథన్ జ్ఞాపకార్థం ఆంధ్రా లయోల కళాశాల వ్యవసాయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుబ్బారావు ఉపన్యసించారు. ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, ఫాదర్ కిరణ్ విచ్చేయగా, వైస్ ప్రిన్సిపల్ మోహన్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి : 24.11.2023 *

## లయోలలో పుస్తక సమీక్ష

**భారతీనగర్, నవంబరు 23:** లయోల కళాశాలలో పుస్తక సమీక్షా కార్యక్రమం కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ ఫాదర్ జీపీపీ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదవడం 21వ శతాబ్దంలో అత్యంత కీలకమైన అలవాటుగా మారనుందన్నారు. జూలీ స్మిత్ రచించిన ఇంతకు ముందు ఎవరూ నాకు ఎందుకు చెప్పలేదు అనే పుస్తకాన్ని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి.అక్షయ పుస్తక సమీక్షను చేస్తూ దీనిలో ప్రేరణ, భావోద్వేగ నొప్పి, భయం, ఒత్తిడి తదితర అంశాలను వివరించారు.ఈ పుస్తకం స్వీయ



కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాదర్ జీపీపీ కిషోర్, తదితరులు

అవగాహన, స్థితిస్థాపకతకు సహకరించి, మన సమస్యలను నయం చేస్తుందన్నారు. లైబ్రేరియన్ డాక్టర్ జి.ఎ.ప్రసాద్‌రావు, పీజీ లైబ్రేరియన్ టి.రోజామణి, కో-ఆర్డినేటర్ టి.శ్రీకుమార్, చందన కావ్య, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనం దోహదం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనం దోహదపడుతుందని ఆంధ్రా లయోల కళాశాల ఆంగ్ల విభాగం అధ్యాపకుడు బొల్ల వరప్ర రాజు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల ఫాదర్ గొర్డెన్ గ్రంథాలయంలో అమెరికా క్లినికల్ సైకాలజిస్ట్ జూలీ స్మిత్ రచించిన వై హ్యాస్ నోబడీ టోల్డ్ మి దిస్ బిఫోర్ పుస్తక సమీక్ష గురువారం కళాశాలలో జరిగింది. కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పి.అక్షయ ఆ పుస్తకాన్ని సమీక్షించారు. ప్రస్తుత తరుణంలో మనిషి ఆలోచనలకు తగ్గట్టు ఆ పుస్తకం ఉందని తెలిపారు. మెంటర్‌గా పీజీ గ్రంథాలయాధికారి టి.రోజా మణి వ్యవహరించారు. గ్రంథాలయాధికారి జి.ఎ.ప్రసాదరావు, సమీక్ష సంఘం సమన్వయకర్త టి.శ్రీకుమార్, చందన కావ్య పాల్గొన్నారు.

ఈనాడు : 24.11.2023